# మానవత్వం మరిచిన జగన్ మోహన్ రెడ్డి

## సింగయ్య మృతికి కారణం జగన్ రెడ్డి

### తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న పి.సి.సి అధ్యక్షురాలు వైఎస్ షర్మీల రెడ్డి





**శ్రీ కాళహస్తి - పెన్ పవర్,జూన్ 23**

తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం శ్రీ కాళహస్తి కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త తలపా దామోదర్ రెడ్డి అధ్వర్యంలో జిల్లా డి.సి.సి అధ్యక్షుడు బాలగురవం అధ్యక్షుతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి ముఖ్య అతిధిగా విచ్చేసారు. ఈ సందర్భంగా అమె పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఒక్కటే రాష్ట్ర ప్రజల కోసం ఒంటరిగా పోరాడుతోందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీని గ్రామస్తాయి నంచి రాష్ట్ర స్థాయి వరకు బలోపేతం దిశగా అడుగులు వెయ్యడం జరుగుతోందని తెలిపారు.రాష్ట్రంలో భాజాపాతో తెలుగుదేశం, జనసేన పార్టీలు పోత్తులో ఉన్నాయని,అయితే జగన్ మోహన్ రెడ్డి ప్రధానమంత్రి కి దత్త పుత్రుడిగా ఉంటున్నాడని అన్నారు. పదకొండు సంవత్సరాలుగా ప్రధానమంత్రిగా ఉన్న నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి ఎటువంటి నిధులు కేటాయించకుండా వెన్నుపోటు పొడవడం జరుగుతోందని అన్నారు. అటు చంద్రబాబు అయినా ఇటు జగన్ మోహన్ రెడ్డి అయిన ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో నరేంద్ర మోడీ కి ఊడిగం చెయ్యడం తప్ప రాష్ట్రం అభివృద్ధి కోసం ఎటువంటి పోరాటం చెయ్యలేదని,కేవలం వారి కేసుల కోసం మాత్రమే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి ఊడిగం చేసారని విమర్శించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా,వైజాగ్ స్టీల్ ప్లాంట్ అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అమె అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల సమన్వయ కర్తలు, మాజీ ఎంపి చింత మొహన్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**మానవత్వం మరిచిన జగన్ మోహన్ రెడ్డి.**

వైఎస్ఆర్ పార్టీ కార్యకర్త ఎన్నికలలో జగన్ మోహన్ రెడ్డి గెలుస్తాడు అని బెట్టింగ్ చేసిన వ్యక్తి ఎన్నికల అనంతరం ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. అయితే బెట్టింగ్ కి పాల్పడిన కార్యకర్త మరణించిన సంవత్సరం తరువాత ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించాడానికి సత్తెనపల్లి లో పర్యటనకు వెల్లిన సమయంలో జగన్ మోహన్ రెడ్డిని చూడడం కోసం యువత పెద్దఎత్తున తోసుకోని రావడంతో కారు కింద పడి వృదుడు గాయాలు కావడంతో అతను మరణించడం జరిగింది. జగన్ ప్రయాణిస్తున్న కారు కింద పడిన వ్యక్తి మృతి చెందడం జరిగింది. అయితే మృతి చెందిన వ్యక్తి కుటుంబాన్ని పరామర్శించకుండా,ఆర్ధిక సహాయం చెయ్యకుండా ఉండడాన్ని చుస్తే జగన్ మోహన్ రెడ్డి లో అసలు మానవత్వం అనేది ఉందా అని అనుమానం కలుగుతోందని అమె అన్నారు. సింగయ్య మృతి కి కారకులు అయిన జగన్ మోహన్ రెడ్డి, కారులో ఉన్న ప్రతి ఒక్కరిపై కేసు నమోదు చేసి శిక్ష పడేలా చుడలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అయితే కారు ప్రమాదం విజువల్స్ సోషియాల్ మిడియాలో ప్రత్యక్షం కావడంతో రాష్ట్రం మొత్తం చుసి ఆశ్చర్య పోవడం జరిగింది. అయితే సదురు వీడియో ఎఐ వీడియో అంటు వైకాపా వారు ప్రచారం చెయ్యడం జరుగుతోందని అన్నారు. సదరు వీడియో నకిలీనా కాదా అన్నదాని పై చర్చలు కాకుండా భాదితునికి అండగా ఉండకపోవడం చాలా భాదకరం అని అన్నారు. మొదటగా పోలిసు శాఖ నుంచి గుర్తు తెలియని వాహనం ఢి కోనడం ద్వారా చనిపోవడం జరిగిందని తెలియజేశారు, అయితే రెండు రోజులు తరువాత ప్రమాదం జరిగిన వీడియోలు బయటకు రావడంతో పోలిస్ వారు దర్యాప్తు చేపట్టడం జరుగుతుందని అన్నారని తెలిపారు. జగన్ తన పర్యటన సందర్భంగా ప్రభుత్వం విధించే నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని హితవు పలికారు. ప్రజలకు అండగా ఉండడం కోసం జగన్ తన పర్యటనలు చెయ్యాలి కాని తన మంది మార్బలంతో ప్రజలపై దండయాత్రకు వెళ్లేలా తన పర్యటనలు ఉండకుదని సూచన చేసారు. ట్రిబ్యునల్ అనుమతుల మేరకు గోదావరి బనకచర్ల ముందుకు పోవాలి. రాష్ట్రంలో గోదావరి బనకచర్ల అనుసందానం ద్వారా వెనకబడని రాయలసీమ పై ట్రిబ్యునల్ అనుమతుల మేరకు ముందుకు పోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు.

## జిల్లా క్రికెట్ జట్టుకు ఎంపికైన క్రీడాకారుల్ని అభినందించిన ఎమ్మెల్యే కృష్ణారెడ్డి



**కావలి పెన్ పవర్- జూన్ 23**

నెల్లూరు జిల్లా క్రికెట్ జట్టుకు కావలి కె.సి.ఏ, నుండి ఐదు మంది క్రీడాకారులు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి అభినందించారు. అండర్ 19 విభాగానికి సమాధి భార్గవ్,లోకేష్ ఎంపిక కాగ అలానే అండర్ 16 విభాగానికి రిషిత్,నవీంద్ర,యస్వంత్ ఎన్నికయ్యారు.ఎంపికైన క్రీడాకారులు ఎమ్మెల్యే అభినందించి భవిష్యత్తులో క్రికెట్ లో బాగా రాణించి రాష్ట్ర స్టాయిలో కావలికి మంచి గుర్తింపు తీసుకుని రావాలని ఆయన ఆకాంక్షించారు.అలానే కావలి క్రికెట్ అసోసియేషన్ అభివృద్ధికి ఎలాంటి సహకారం అయినా అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అలానే విధ్యార్ధుల చదువుతో పాటు క్రీడలలో కూడా రాణించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కావలి క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు సిద్దు, క్రికెట్ కోచ్ రాజశేఖర్ పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**కావలి పెన్ పవర్ - జూన్ 23**

కావలి పట్టణ తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు అర్షియా బేగం సోదరుడు మొగల్ ఆరిఫ్ బేగ్ వివాహం శనివారం గుంటూరు లో జరిగింది.ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఆదివారం కావలి పట్టణం 8వ వార్డులోని వారి నివాసానికి చేరుకొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం కావలి పట్టణం 8వ వార్డుకు సంబందించిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుడు షేక్ ఆశిఫ్ అనారోగ్యంతో బాధపడి శస్త్ర చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వారి నివాసానికి వెళ్లి ఆసిఫ్ ను పరామర్శించారు. వైద్యుల సూచనలు పాటించి త్వరగా కోలుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల కు పాల్పడే వ్యక్తులపై చర్యలు తీసుకోండి. ఒకటో పట్టణ సీఐకు ఫిర్యాదు చేసిన వ్యాపారస్తులు





**కావలి పెన్ పవర్ జూన్ 23**

కావలి పట్టణంలో వ్యాపారస్తుల కు కొందరు వ్యక్తులు సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు బెదిరింపు కాస్తో వ్యాపారస్తులను బ్లాక్ మెయిల్ చేస్తున్నారని మేము మున్సిపాలిటీ అధికారులు అంటూ రాణా చౌదరి అనే వ్యక్తి నుంచి ఫోన్ కాల్స్ వస్తున్నాయని ఫోన్ పే ద్వారా డబ్బులు వేయాలంటూ బెదిరిస్తున్నారని వారిపై తగిన చర్య తీసుకోవాలని సోమవారం ది కిరాణా మర్చంట్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షులు బాల్సా ప్రసాద్ ఆధ్వర్యంలో వ్యాపారస్తులు ఒకటో పట్టణ సీఐ ఫిరోజ్ కు ఫిర్యాదు చేశారు. అనంతరం సిఐ ఫిరోజ్ మాట్లాడుతూ, వ్యాపారస్తులకు అండగా మేము ఉంటామని, కాల్స్ విషయములో వాటి నెంబర్లను లిఖితపూర్వకంగా రాసి ఇస్తే చర్యలు తీసుకుంటామని ఇటువంటి సైబర్ నేరాలకు పాల్పడే వారిని చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం కిరణా మచ్చని అసోసియేషన్ బాల్సా ప్రసాద్ మాట్లాడుతూ, సీఐ ఫిరోజ్ సానుకూలంగా స్పందించి మాకు భరోసా కల్పించినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిరాణం మర్చంట్ అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

### ఏ కష్టం వచ్చినా చెప్పుకునేందుకు అందుబాటులో ఉంటాం.

### టిడిపి సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.





**వెంకటాచలం, (పెన్ పవర్) జూన్ 23**

వెంకటాచలం మండలం ఈదగాలిలో ఇంటింటి పర్యటించిన సర్వేపల్లి టీడీపీ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, శృతి రెడ్డి. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించడంతో పాటు ప్రజా సమస్యలపై ఆరా తీసిన సోమిరెడ్డి దంపతులు. సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ..... సర్వేపల్లి ప్రజలు మాపై చూపుతున్న ఆదరణ, అభిమానులకు రుణపడి ఉంటాము. ఏ కష్టం వచ్చినా చెప్పుకునేందుకు అందుబాటులో ఉంటాం అన్నారు. సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దంపతులను ఇంటి బిడ్డల్లా ఆశీర్వదించిన ఈదగాలి గ్రామస్తులు.

## సయ్యద్ మహబూబ్ బాషాని పరామర్శించిన మాజి ఎమ్మెల్యే అన్నా



**మార్కాపురం ఆర్.సి ఇంచార్జి పెన్ పవర్ జూన్ 23**

ఒంగోలు సంఘమిత్ర హాస్పిటల్ లో మార్కాపురం పట్టణం 10వవార్డ్ కు చెందిన సయ్యద్ మహబూబ్ బాషా రోడ్డు ప్రమాదనికి గురై హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజి శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్సీపీ సమనవ్యకర్త అన్నా రాంబాబు మహబూబ్ బాషాని పరామర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ లకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

# కంచర్ల శ్రీకాంత్ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాలేపాటి





**కావలి పెన్ పవర్ జూన్ 23**

శాసనమండలి సభ్యులు కంచెర్ల శ్రీకాంత్ వారి తండ్రి కంచర్ల రామయ్య ఇటీవల కాలం చెందారు. సోమవారం కందుకూర్ లోని ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల నందు ఎమ్మెల్సీ శ్రీకాంత్ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు కలిసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మాలేపాటి మాట్లాడుతూ, జర్నలిస్టుగా, ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల వ్యవస్థాపకుడిగా, విద్యావేత్తగా కంచర్ల రామయ్య అందించిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు కందుకూరు అంటేనే కంచర్ల రామయ్య అని అతను చేసిన సేవా కార్యక్రమాలే గుర్తుకు వస్తాయని వారి లేని లోటు తీర్చలేని తెలిపారు. అనంతరం వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.



## డంప్ యార్డ్‌లో స్క్రీనింగ్ మిషన్ ప్రారంభం





**మార్కాపురం ఆర్.సి ఇన్చార్జి పెన్ పవర్ జూన్ 23**

మార్కాపురం పట్టణ శివారులో ఉన్న డంప్ యార్డ్ లో స్క్రీనింగ్ మిషన్ ను సోమవారం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కాపురం పట్టణంలోని శివారులో ఉన్న ఈ డంప్ యార్డ్ లో గత కొన్ని సంవత్సరాల నుండి పట్టణంలో సేకరించిన చెత్తతో నిండిపోయిందన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా ఇక్కడ పోగుబడి ఉన్న 33 వేల టన్నుల పైగా చెత్తను రెండు కోట్ల 97 లక్షల రూపాయలతో శుభ్రం చేస్తారని, తద్వారా వచ్చే కొన్ని సంవత్సరాలలో ఈ ప్రాతం లో ఎటువంటి ఇబ్బంది ఉండదన్నారు. స్క్రీనింగ్ మిషన్ ద్వారా చెత్తలోని వివిధ పదార్థాలను వేరుచేసి మట్టిని రైతులు తమ పొలాలకు వాడుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

